
















కనులపండువగా రంగనాథ, గోదాదేవి కల్యాణం

నెల్లూరు(బృందావనం): భోగిని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో గోదాదేవి, రంగనాథుడి కల్యాణోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు నారాయణ దాశరథి ఆచార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపారు. కీర్తనలను గాయని లక్ష్మీకామాక్షి ఆలపించారు. ఉభయకర్తలుగా రవితేజ, కుటుంబసభ్యులు వ్యవహరించారు. మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లుగుప్తా, వెంకటరత్నం, హేమచంద్రారెడ్డి, పూర్ణచంద్రరావు, తదితరులు పర్యవేక్షించారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్డీ) సుబ్బరాజు, భానుశ్రీ దంపతులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

అర్చకులకు సన్మానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): అర్చకులకు సన్మాన కార్యక్రమాన్ని వెంకటేశ్వరపురంలోని సాయి యోగధ్యాన మందిరంలో శనివారం నిర్వహించారు. రాఘవాచార్యులు, సత్యనారాయణాచార్యులు, రమేష్, వెంకటరమణను దివ్యాంగుల ఐక్య సంఘం, బ్లాక్‌బోర్డు మిత్రమండలి, జ్ఞానేంద్ర సరస్వతి అంధుల సేవా సంస్థల ఆధ్వర్యంలో సత్కరించారు. కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు జమీర్, దివ్యాంగుల ఐక్య సంఘ జిల్లా అధ్యక్షుడు సనావుల్లా, బ్లాక్‌బోర్డు మిత్రమండలి అధ్యక్షుడు ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రసాద్, రవికుమార్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి కళాత్మక శుభాకాంక్షలు



నెల్లూరు(బృందావనం): సంక్రాంతిని పురస్కరించుకొని హరనాథపురానికి చెందిన ఉపాధ్యాయుడు పద్మారత్నం కళాత్మకంగా శుభాకాంక్షలను తెలియజేశారు. రావి ఆకుపై నారాయణుడు, బాలబాలికలు, సంక్రాంతి అక్షరాలు, గంగిరెద్దును తీర్చిదిద్దారు.

వెంగళరావునగర్‌లో రక్తదాన శిబిరం



నెల్లూరు రూరల్: రక్తదానాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ అధ్యక్షుడు హజరత్‌నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని వెంగళరావునగర్‌లోని పాఠశాలలో నిర్వహించారు. కార్పొరేటర్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని వినతి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): భారీ వాహనాల రాకపోకల కారణంగా ఆదిత్యనగర్, చిల్డ్రన్స్‌పార్క్ ప్రాంతాల్లో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో వీటిని నియంత్రించాలని సీపీఎం నేతలు కోరారు. ఈ మేరకు నెల్లూరు నగర ట్రాఫిక్ డీఎస్పీ సుభానీకి వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. సీపీఎం నేతలు శ్రీనివాసులు, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని డ్రైవర్స్‌కాలనీలో రంగవల్లుల పోటీలను వరపరివార్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విజేతలకు బహుమతులను అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. న్యాయనిర్ణేతలుగా ఆయుర్వేద వైద్య నిపుణులు సువర్ణకుమారి, సునీత, లీనా వ్యవహరించారు. నిర్వాహకురాలు మాధవి, ఫౌండేషన్ సభ్యులు గణేష్, ఆదిశేషయ్య, నానీ, మోహన్, మనోహర్, చైతన్య, అరుణ, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బీ ఎస్ఈని కలిసిన నేతలు



నెల్లూరు(బారకాసు): నూతనంగా విధుల్లో చేరిన ఆర్ అండ్ బీ ఎస్ఈ గంగాధరాన్ని నగరంలోని సర్కిల్ కార్యాలయంలో ఉద్యోగ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు శరత్‌బాబు, ఎన్జీఓ సంఘ నేత మస్తానయ్య, ఏపీ టెక్నికల్ అసోసియేషన్ జిల్లా నేత సురేష్, ఆర్ అండ్ బీ ఎంప్లాయీస్ జిల్లా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి శంకర్‌బాబు, జిల్లా ఆఫీస్ బేరర్ రవీంద్రబాబు, అలీమ్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నెల్లూరు(వేదాయపాలెం): నూర్ బాషా సంఘ క్యాలెండర్లను రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు శనివారం ఆవిష్కరించారు. అల్లూరు మండలం ఇస్కపల్లిలో మస్తాన్‌రావును నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూర్‌బాషాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. నేతలు సలీమ్, ఖాదర్‌బాషా, బాబర్‌జాన్, హుస్సేన్ బాషా, మస్తాన్, షరీఫ్, మస్తాన్ సాహెబ్, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కర్పూరజ్యోతి దర్శనం



నెల్లూరు(బృందావనం): నగరంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కర్పూర జ్యోతి దర్శనాన్ని శనివారం నిర్వహించారు. కేరళ సంప్రదాయరీతిలో మేల్‌శాంతి రామన్‌తిరుమేని, భట్టుస్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు, నెయ్యాభిషేకం, పుష్పాభిషేకాన్ని నేత్రపర్వంగా జరిపారు. మహాదీపారాధన, అనంతరం 6.40కు కర్పూర జ్యోతి దర్శనాన్ని నిర్వహించారు.

మహావిష్ణువుకు పూజలు

అయ్యప్ప దేవస్థాన ప్రాంగణంలో గల గురువాయూర్ మహావిష్ణు ఆలయంలో మహావిష్ణువు, మహాలక్ష్మి, గోదాదేవి అమ్మవార్లకు పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. అయ్యప్ప సేవా సమాజ నిర్వాహకులు వెంకటరత్నం, నాగేశ్వరరావు, మోహన్‌రావు, సునీల్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

దొంగలకు అండగా సోమిరెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నేతలు

నెల్లూరు(సెంట్రల్): టీడీపీలో ఉంటూ దొంగతనాలు, అవినీతి.. అక్రమాలకు పాల్పడుతున్న వారిని వెనుకేసుకొస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డే ఒక పెద్ద దొంగ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటశేషయ్య ధ్వజమెత్తారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ముత్తుకూరు మండల టీడీపీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి విద్యుత్ చౌర్యానికి పాల్పడితే అధికారులు పట్టుకున్నారని, ఈ వ్యవహారంలో ఆయన్ను సమర్థించడం సమంజసమానని ప్రశ్నించారు. మనుబోలు మండలంలో టీడీపీ నేతలు ధాన్యం దొంగతనానికి పాల్పడ్డారని గుర్తుచేశారు. సోమిరెడ్డి, ఆయన కుమారుడు గతంలో అధికారంలో ఉన్న సమయంలో గజదొంగల్లా దోచుకున్నారని ఆరోపించారు. కూలీకి తీసుకొచ్చిన వారికి కండువాలు కప్పిన విషయం బయటపడటంతో రుసరుసలాడుతున్నారని మండిపడ్డారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో.. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉందనే విషయాన్ని చంద్రమోహన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. చిన్నపరెడ్డి, శంకరయ్యగౌడ్, సురేంద్రబాబు, నర్సయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా భోగి కల్యాణం

నెల్లూరు(బృందావనం): ధనుర్మాస వ్రతం పూర్తయిన సందర్భంగా నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో విశేష కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. తొలుత శ్రీదేవీ, భూదేవీ సమేత రంగనాథస్వామికి ప్రాకారోత్సవాన్ని చేపట్టారు. అనంతరం గోదాదేవి, రంగనాథుడికి ఎదుర్కోలు ఉత్సవాన్ని జరిపారు. తదుపరి భోగి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉభయకర్తలుగా పెంచలయ్య, లలితకుమారి దంపతులు వ్యవహరించారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్ ఆచారి, మాజీ చైర్మన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

నెల్లూరు(బృందావనం): పాత మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో పేదలకు వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. తన తల్లి సుదర్శనమ్మ జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని డాక్టర్ రూపేష్‌రెడ్డి చేపట్టారు. చంద్ర, ఆశ్రమ నిర్వాహకుడు సుందరం, తదితరులు పాల్గొన్నారు.

- నిరాశ్రయుల కేంద్రంలో వస్త్రాలను రవి, సుప్రియ దంపతులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వోద్యోగ సంఘ నేత సుధాకర్‌రావు, మానవసేవే మాధవ సేవ టీమ్ నిర్వాహకులు పరిమళ, విశ్వనాథం, మురళి, బాలఅచ్యుత్, పర్ణిక, తదితరులు పాల్గొన్నారు.
- నిరాశ్రయుల కేంద్రంలో దుస్తులను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రతిభ, నెల్లూరు అధ్యక్షుడు సునీల్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో రాజేశ్వరి, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.
- ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుబేదారుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సుబ్బారావు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



























